PRGI No: TGBIL/25/A0946

# విశాలజ్యోతి

సమగ్ర తెలుగు దినపత్రిక

approved by Govt of INDIA, TELANGANA

DK MEDIA

OUR SERVICES
* NEWS PAPER
* NEWS CHANNEL
* DK GRAPHICS
* DK ADS & PROMOTIONS
* DK PRINTERS
* DK PUBLICATIONS

WE'RE HIRING REPORTERS

for more details 9440711117, www.vishalajyothi.com

వరంగల్ సంపుటి : 01 సంచిక : 339 గురువారం, జూలై 02 2026, పేజీలు - 5 వెల : 5 రూ/-

### హైదరాబాద్ ట్రాఫిక్‌కు ఏఐ సిగ్నల్స్.. సీఎం రేవంత్ రెడ్డితో

# అనలాగ్ సీఈఓ కీలక భేటీ




**హైదరాబాద్, జులై 1:** నగరాన్ని స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దే దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అడుగులు వేస్తున్నారు. ఇందులో భాగంగా అనలాగ్ సంస్థ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ అలెక్స్ కిప్‌మాన్ బుధవారం ముఖ్యమంత్రితో భేటీ అయ్యారు. అనలాగ్, మెగా సంస్థల సంయుక్త ప్రాజెక్టులపై ఈ సమావేశంలో సుదీర్ఘంగా సమీక్షించారు. ముఖ్యంగా హైదరాబాద్ నగరంలో రోజురోజుకూ పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత స్మార్ట్ సొల్యూషన్స్, నెక్స్ట్ జనరేషన్ ఇంటెలిజెంట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఏర్పాటు చేయడంపై ప్రధానంగా చర్చలు జరిపారు. నగరంలోని ట్రాఫిక్ సిగ్నల్స్ అన్నింటినీ ఏఐ సాంకేతికతతో అనుసంధానం చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు. అత్యవసర సమయాల్లో అంబులెన్స్, ఫైర్ ఇంజన్ వంటి వాహనాలకు ఎలాంటి ఆటంకం లేకుండా గ్రీన్ కారిడార్ వ్యవస్థను ఏఐ ద్వారా నియంత్రించే విధానంపై కూడా చర్చించారు. ట్రాఫిక్‌తో పాటూ నగరంలో సెన్సర్లు, రోబోటిక్స్‌సమయాల్లో అంబులెన్స్, ఫైర్ ఇంజన్ వంటి వాహనాలకు సాయంతో స్మార్ట్ సిటీ సేవలను విస్తరించాలని ఈ భేటీలో ప్రతిపాదనలు వచ్చాయి. నగరంలో ప్రధాన సమస్యలుగా ఉన్న తాగునీటి లీకేజీలను గుర్తించడం, అలాగే విద్యుత్ వినియోగాన్ని సమర్థవంతంగా నిర్వహించడం వంటి వాటికి కూడా ఏఐ ఆధారిత పరిష్కారాలను వాడుకోనున్నారు. ఈ సరికొత్త ఆవిష్కరణల ఆధారిత మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం అనలాగ్, మేఘా ఇంజనీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్ (వీజుఖా) సంస్థల మధ్య అధికారికంగా అవగాహన ఒప్పందం (వీశీఖ) కుదిరింది. ఈ భాగస్వామ్యంతో హైదరాబాద్ నగరం మరింత ఆధునిక హంగులను సంతరించుకోనుంది.

### పెట్టుబడులకు ఏపీ బెస్ట్..

# ఏ ఇబ్బంది ఉండదు



**తిరుపతి:** పెట్టుబడులకు ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే అత్యంత అనుకూలమైన రాష్ట్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోం దని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. . తిరుపతిలో హీరో మోటార్స్ జీపీసీ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, రాష్ట్రంలో పరిశ్రమలకు అనుకూల వాతావరణం, మెరుగైన మౌలిక సదుపాయాలు, నైపుణ్యం కలిగిన మానవ వనరులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. హీరో సంస్థ తిరుపతికి రావడానికి తాను ప్రత్యేకంగా కృషి చేశానని, మరో రాష్ట్రానికి వెళ్లాల్సిన సంస్థను ఆంధ్రప్రదేశ్‌కు తీసుకొచ్చామని చెప్పారు. రాబోయే రోజుల్లో కొత్త తరం బ్యాటరీ ఆధారిత వాహనాల తయారీ కూడా తిరు పతిలోని హీరో ప్లాంట్‌లోనే జరగ నుందని వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ యువత ప్రతిభావం తులని, ప్రపంచ స్థాయి సాంకేతి కతను అందిపుచ్చుకునే సామర్థ్యం వారికి ఉందని చంద్రబాబు అన్నారు. దేశంలోనే అత్యధికంగా ఇంజినీరింగ్ చదువుకున్న విద్యా ర్థులు ఉన్న రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని చంద్రబాబు పేర్కొన్నారు. వీటి ద్వారా సుమారు 10 లక్షల ఉద్యోగాలు సృష్టించే అవకాశం ఉందన్నారు. ఎంఓయూ కుదిరిన తర్వాత ఆ ం ప్రభుత్వ బాధ్యతగా భావిస్తామని స్పష్టం చేశారు.

### తెలంగాణను అవమానిస్తే

# ఊరుకోం




**హైదరాబాద్:** ముఖ్యమంత్రి పీఠంపై కూర్చుని రాష్ట్రాన్ని ఎయిడ్స్ రోగితో, క్యాన్సర్ పేషెంట్‌తో పోల్చడం రేవంత్ రెడ్డి రాజకీయ భావ దారిద్ర్యానికి నిదర్శనం. జాక్‌పాట్ తగిలి ముఖ్యమంత్రి అయిన రేవంత్ రెడ్డి.. 30 నెలల పాలన పూర్తయినా ప్రజలకు చేసిన ఒక్క మంచి పని కూడా చెప్పుకోలేకపోతున్నారు" అని బీఆ ర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రసా ధ్యిలో ధ్వజమెత్తారు. తింటున్న పళ్లెంలోనే మన్ను పోసుకునే రకం రేవంత్ రెడ్డి అని, ముఖ్యమంత్రి విసిరిన సవాల్‌ను తాము స్వీకరి స్తున్నామని స్పష్టం చేశారు. 1. కోటి ఎకరాల మాగాణం: ప్రభుత్వ అఫీషియల్ లెక్కలతో రేవంత్ 'కాకి లెక్కల'కు బ్రేక్! ముఖ్యమంత్రి లాగా లెక్కలు, పత్రాలు లేకుండా తాము మాట్లా డటం లేదని.. డైరెక్టరేట్ ఆఫ్ ఎకనామిక్స్ అండ్ స్టాటిస్టిక్స్ ఇంకా మార్క్డ్ అధికారిక గణాంకాలను కేటీఆర్ మీడియాకు ప్రదర్శిస్తూ రేవంత్ రెడ్డి ఆరోపణలను తిప్పికొట్టారు. సాగు విస్తీర్ణంలో విప్లవం: 2014-15లో తెలంగాణ ఏర్పడిన నాడు కేసీఆర్ గద్దెనెక్కినప్పుడు రాష్ట్రంలో మొత్తం సాగు విస్తీర్ణం కేవలం 26.13 లక్షల హెక్టార్లు. అదే కేసీఆర్ దిగిపోయేనాటికి 2023 నాటికి అది ఏకంగా 59.89 లక్షల హెక్టార్లకు (కోటి ఎకరాల మాగాణం) పెరిగింది. పంటల ఉత్పత్తి: కేసీఆర్ నాయకత్వంలో పంటల ఉత్పత్తి రికార్డు స్థాయిలో రెట్టింపు అయింది. కేంద్ర మంత్రి పీయూష్ గోయెల్ సైతం ఒకప్పుడు 'క్యా చమత్కార్ కరే భాయ్ తుమ్ లోగ్' (ఏం చమత్కారం చేశారు బ్రదర్) అని ఆశ్చర్యపోయేలా కేసీఆర్ తెలంగాణను దేశానికి అన్నపూర్ణగా మార్చారని గుర్తుచేశారు.

### మాజీ ట్రస్టీ అనిల్ మిశ్రా చుట్టూ బిగుస్తున్న ఉచ్చు



**అయోధ్య:** అయోధ్య రామాలయం విరాళాల స్వాహా కుంభకోణం కేసు దర్యాప్తులో రోజుకో కొత్త కోణం వెలుగులోకి వస్తోంది. ఈ కేసులో రామజన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ మాజీ ట్రస్టీ అనిల్ మిశ్రా చుట్టూ ఉచ్చు బిగుస్తోంది. అరెస్టయిన నిందితులను విచారిస్తున్న కొద్దీ ఈ కుంభకోణంలో అనిల్ మిశ్రా కీలక సూత్రధారి అని తెలుస్తోంది. మంగళవారం నిందితుడు అవినాష్ మిశ్రాను పోలీసులు ప్రశ్నించగా అనిల్ మిశ్రా పేరు పలుమార్లు ప్రస్తావనకు వచ్చినట్లు సమాచారం. నిందితులు సీసీటీవీలను ఏమార్చి విరాళాల సొమ్మును మొదట వాష్‌రూంలో దాచిపెట్టి తమకు అనువైన సమయంలో బయటకు తరలించారని తేలింది. ఈ కేసును దర్యాప్తు చేస్తున్న ప్రత్యేక దర్యాప్తు బృందానికి (రాఖు) విచారణ పూర్తి చేయడానికి మరో 15 రోజుల గడువును పొడిగించారు.

### కార్పొరేషన్ ఎన్నికలే లక్ష్యంగా

# మార్గనిర్దేశం

**హైదరాబాద్:** కమల దళపతి నితిన్ నబీన్ తెలంగాణ రాష్ట్ర పర్యటన విజయవంతంగా ముగిసింది. కాషాయ శ్రేణుల్లో నూతనుత్తేజాన్నీ నింపింది. కాంగ్రెస్ రహిత తెలంగాణ సాకారమే లక్ష్యంగా పనిచేయాలని శ్రేణులకు నితిన్ నబీన్ పిలుపునిచ్చారు. 3 ముఖ్యమైన తీర్మానాలకు రాష్ట్ర కార్యవర్గం ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. తెలంగాణలో అధికారమే లక్ష్యంగా పెట్టుకున్న భారతీయ జనతా పార్టీ కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై దూకుడు పెంచేందుకు సిద్ధమైంది. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ నేతలను అడుగడుగునా నిలదీయాలని పార్టీ నిర్ణయించుకుంది. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఘట్‌కేసర్‌లో జరిగిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సమావేశాల్లో రాజకీయ తీర్మానంలో భాగంగా తెలంగాణలో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలన విధానాలు, ఇచ్చిన హామీల అమలులో వైఫల్యాలు, శాంతిభద్రతల క్షీణత వంటి అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. రైతులకు అండగా ఉండాలి : రాబోయే రోజుల్లో బీజేపీ ప్రత్యామ్నాయ శక్తిగా ఎదిగేలా అనుసరించాల్సిన వ్యూహాలను ఖరారు చేస్తూ మొదటి తీర్మానం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 12 ఏళ్ల పాలనకు ధన్యవాదాలు తెలుపుతూ రెండో తీర్మానం ప్రవేశపెట్టారు. 12 ఏళ్ల సుపరిపాలనను కొనియాడుతూ కార్యవర్గం ఘనంగా విజయోత్సవ తీర్మానం ఆమోదించింది. తెలంగాణలోని రైతులకు అండగా ఉండాలని కాషాయ పార్టీ నిర్ణయించింది. ప్రజా సమస్యలపై ఉద్యమమే : రైతు రుణమాఫీ పూర్తిస్థాయిలో అమలు కాకపోవడం, రైతు భరోసా పెట్టుబడి సాయం సకాలంలో అందకపోవడం, పంట నష్టపరిహారం చెల్లింపుల్లో



నిర్లక్ష్యం సాగునీటి కష్టాలపై ఈ తీర్మానంలో స్పష్టమైన కార్యాచరణను సిద్ధం చేశారు. ఈ మూడు తీర్మానాలను ప్రధాన అస్త్రాలుగా చేసుకుని రాబోయే రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వంపై క్షేత్రస్థాయిలో ఉద్ధృతమైన పోరాటాలు చేయాలని పార్టీ నిర్ణయించింది. కేవలం హైదరాబాద్‌కే పరిమితం కాకుండా ప్రతి గ్రామంలోనూ ప్రజాసమస్యలపై ఉద్యమించాలని బీజేపీ శ్రేణులకు నితిన్ నబీన్ పిలుపునిచ్చారు.

# రాష్ట్ర అజెండా మారుస్తా



**హైదరాబాద్:** రాష్ట్ర అజెండా మారాల్సిన అవసరం ఉందని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయకుండానే మళ్లీ అధికారంలోకి వస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కలలు కంటున్నారని ఆమె విమర్శించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు నిధులు లేవని చెబుతూ, మరోవైపు మూసీ ప్రాజెక్టుకు లక్ష కోట్ల రూపాయలు ఖర్చు చేస్తామని చెప్పడం ఏమిటని ప్రశ్నించారు. తెలంగాణ ఏర్పడి 12 సంవత్సరాలు గడిచినా పేద ప్రజల జీవితాల్లో ఆశించిన మార్పు రాలేదని కవిత అన్నారు. వారి జీవన ప్రమాణాలను మెరుగుపర్చాలనే సంకల్పంతోనే తెలంగాణ రక్షణ సేనను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. తమ పార్టీ అధికారంలోకి వస్తే పేదలపై ఆర్థిక భారం లేకుండా ఉచిత విద్య, ఉచిత వైద్యాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు. నమ్ముకోవాలని కవిత సూచించారు.

# కేసీఆర్ చేసిన అప్పులకు అసలు, మిత్తి కట్టాల్సి వస్తోంది




**హైదరాబాద్, జులై 1:** కేసీఆర్ అప్పులకు అసలు, మిత్తి కట్టాలి.. కేటీఆర్ లాగా రేవంత్ ఖాళీగా లేరని కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కేటీఆర్ ప్రస్తుతం పూర్తిగా ఖాళీగా ఉన్నారని, అందుకే ఎప్పుడు పడితే అప్పుడు చర్చలకు వస్తానంటూ మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కానీ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనా వ్యవహారాలతో ఎంతో బిజీగా ఉన్నారని, కేటీఆర్ లాగా ఆయన ఖాళీగా లేరని స్పష్టం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు నిరంతరం మేలు జరుగుతోందని, రోజూ ఎక్కడో ఒకచోట ఇళ్ల ప్రారంభోత్సవాల రిబ్బన్ కటింగ్‌లు అవుతున్నాయని పేర్కొన్నారు. చివరకు తన భార్య కూడా అధికారికంగా వెళ్లి ఆ రిబ్బన్ కట్ చేస్తోందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కేసీఆర్ ప్రభుత్వం చేసిన విపరీతమైన అప్పుల వల్ల ప్రస్తుతం రాష్ట్రంపై తీవ్ర భారం పడిందని, ఇప్పుడు ఆ అప్పులకు అసలుతో పాటు వడ్డీ కూడా కట్టాల్సి వస్తోందని జగ్గారెడ్డి అన్నారు. ఒకపక్క ఆ అప్పులు తీరుస్తూనే, మరోపక్క కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామని చెప్పారు. కేవలం 10 శాతం మందికి మాత్రమే ఇంకా రుణమాఫీ జరగాల్సి ఉందని, దానిని పట్టుకుని ప్రతిపక్షాలు అనవసరంగా రాద్ధాంతం చేస్తున్నాయని విమర్శించారు. కేవలం రెండున్నరేళ్ల కాలంలోనే తాము ఇచ్చిన హామీల్లో 60 శాతం పూర్తి చేసి చూపామని జగ్గారెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

### ఇంటింటి సర్వేకు స్వస్తి,

# నాయకులతో దోస్తీ

**హైదరాబాద్:** కేంద్ర ఎన్నికల సంఘం (సీఈసీ) ప్రతిష్ఠాత్మ కంగా చేపట్టిన ఓటరు సర్వేను కొంతమం ది అధికారులు గందర గోళంగా మార్చారు. పనిచేసేందుకు బద్ధకించిన కొందరు బూత్ లెవల్ అధికారులు(బీఎల్వోలు) ఓటరు నమోదు పత్రాలను రాజకీయపార్టీలకు అప్పగిస్తున్నా రు. మరికొందరు బీఎల్వోలు రాజకీయ పార్టీల ఒత్తిడితో ఎన్యూమరేషన్ పేపర్లను కార్యకర్తలకు ఇచ్చి ఇంటికి వెళ్లిపోతున్నా రు. దాంతో ఓటర్లు స్థానిక నేతల ఇళ్లు, పార్టీ ఆఫీసుల చుట్టూ ప్రదక్షిణ చేస్తున్నారు. పాటు కూకట్‌పల్లి, శేరిలింగంపల్లి, జూబ్లీహిల్స్, ముషీరాబాద్, సికింద్రాబాద్, కంటోన్మెంట్, కుత్బుల్లాపూర్ తదితర నియోజకవర్గాల్లో ఈ సమస్య స్పష్టంగా కనిపిస్తోంది. ఇంటింటికీ వెళ్లాల్సిందే : ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీకి ఏడు రోజుల గడువు ఉంది. రోజుకు 100 నుంచి 200 పత్రాలు పంపిణీ చేస్తే గడువు తేదీలోపు పంపిణీ పూర్తవుతుంది. ఇళ్లలో ఎవరూ లేనట్లయితే అలాంటి ఇళ్లకు రెండుమూడుసార్లు వెళ్లాలన్నది రూల్. అప్పుడూ కుదరనట్లయితే ఆ



ఇంటి తలుపు లేదా కిటికీల్లోంచి ఫారాలను లోపలికి వేయాల్సి ఉంటుంది. సులభంగా పూర్తయ్యే ఈ ప్రక్రియను బీఎల్వోలు పని భారంగా భావిస్తున్నారు. ఆయా రాజకీయ పార్టీలతో చేతులు కలిపి పారదర్శకంగా, ప్రశాంతంగా జరగాల్సిన ఓటరు సర్వేను నిర్వీర్యం చేస్తున్నారు. ఈ పద్ధతితో అర్హులైన ఓటర్లకు ఎన్యూమరేషన్ పత్రాలు అందకపోయే అవకాశం ఉంది. వారి ఓటరు గుర్తింపు కార్డులు సర్-2026 జాబితాలో ఉండవు.

# పేదలకు ఇండ్లు ఇచ్చేవరకు ఉద్యమం ఆగదు

- ఇండ్లు కూల్చివేత చర్యలను పేదల పక్షాన ప్రతిఘటిస్తాం
- కొత్తగూడెం పాల్వంచలో స్థలాలు క్రమబద్ధీకరించి హక్కు కల్పించాలి
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు
- ఇండ్లు, ఇండ్లస్థలాలకోసం వామపక్షాలు చేపట్టిన కలెక్టరేట్ ధర్నా సక్సెస్ భారీగా తరలివచ్చిన జనం




**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో(విశాల జ్యోతి):** ప్రతి ఇంటికి పట్టా.. ప్రతి కుటుంబానికి ఇల్లు ఇచ్చేవరకు ఉద్యమం ఆగదని పేదలకు గూడు కల్పించేవరకు పాలకులకు కంటిమీద కునుకులేకుండా చేస్తామని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. సిపిఐ, సిపిఎం, న్యూడెమోక్రసీ, మాస్ లైన్ పార్టీల సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట భారీ ధర్నా నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వామపక్షాల నాయకులు, కార్యకర్తలు, ఇండ్లు లేని వేలాది మంది పేదలు భారీ సంఖ్యలో కలెక్టరేట్‌కు తరలివచ్చి నాలుగుగంటలపాటు ఉధృతంగా ధర్నా కొనసాగించారు. ధర్నా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కూనంనేని ప్రజనుద్దేశించి మాట్లాడారు. నిరుపేదలకు ఇండ్లు ఇండ్ల స్థలాలు మంజూరు చేసేవరకు వామపక్షాల ఆధ్వర్యంలో సాగే ఈ ప్రజా ఉద్యమం ఎంతమాత్రం ఆగదని స్పష్టం చేశారు. కొత్తగూడెం పట్టణ పరిధిలో జీవో నెంబర్ 76ను తక్షణమే పూర్తిస్థాయిలో అమలు చేసి అర్హులైన నిరుపేదలందరికీ పట్టాల పంపిణీ ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. అదేవిధంగా పాల్వంచ పరిధిలోని జీవో నెంబర్లు 444, 999, 817, 727, 410 పరిధిలో దశాబ్దాలుగా నమ్ముకుని ఉన్న స్థలాలను తక్షణమే రెగ్యులరైజ్ చేసి అర్హులకు పట్టాలు మంజూరు చేయాలని ప్రభుత్వానికి స్పష్టం చేశారు.

**సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు**

ఎం.సాయిబాబు మాట్లాడుతూ పేదలు ఎంతో కష్టపడి నిర్మించుకున్న ఇండ్ల కూల్చివేత చర్యలను తక్షణమే మానుకోవాలని ప్రభుత్వ నిరంకుశ కూల్చివేతలను పేద ప్రజలందరూ ఐక్యంగా ప్రతిఘటించాలని ఆయన పిలుపునిచ్చారు. పట్టణాలు గ్రామీణ ప్రాంతాల్లో పేదలు ఇండ్ల స్థలాలను తక్షణమే క్రమబద్ధీకరించి వారికి చట్టబద్ధమైన హక్కు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పేదలు నిర్మించుకున్న ఇండ్లకు వెంటనే ఇంటి నెంబర్లు జారీ చేయాలని తాగునీరు విద్యుత్ సౌకర్యం వంటి కనీస వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. గతంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పెండింగ్ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి లబ్ధిదారులకు తక్షణమే అప్పగించాలని డిమాండ్ చేశారు. న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులూ గౌని నాగేశ్వరరావు, మాస్ లైన్ రాష్ట్ర నాయకులు కెచ్చల రంగారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని లేనిపక్షంలో కలెక్టరేట్లను ప్రభుత్వ కార్యాలయాలను ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర నాయకులు ముత్యాల విశ్వనాథం, కల్లూరి వెంకటేశ్వర రావు, సరెడ్డి పుల్లారెడ్డి, కొత్తగూడెం మేయర్ మూడ్ గణేష్, సిపిఎం రాష్ట్ర నాయకులు అన్నవరపు కనకయ్య, వామపక్ష పార్టీల జిల్లా నాయకులు నరాటి ప్రసాద్, ఎస్ డి సలీం, సలిగంటి శ్రీనివాస్, రేసు ఎల్లయ్య, పూర్ణచందర్ రావు, కంచర్ల జమలయ్య, మున్నా లక్ష్మీకుమారి, వాసిరెడ్డి మురళి, భూక్యా దస్రు, రాహుల్, ఫహీమ్, ఎం జ్యోతి, లిక్కి బాలరాజు, బ్రహ్మచారి, రేపాకులా శ్రీనివాస్, తుపాకుల నాగేశ్వరరావు, ఎం.సతీష్, కుంజా కృష్ణ, పెద్దబోయిన సతీష్, ప్రభాకర్, భాస్కర్, వీరభద్రం, శివ, కార్పొరేటర్లు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్‌లను తక్షణమే రద్దు చేయాలి




**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో(విశాల జ్యోతి):** కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్‌లను తక్షణమే రద్దు చేసి జెబిసిసిఐ--12వ వేతన ఒప్పంద చర్చలను వెంటనే ప్రారంభించాలని ఐ ఎన్ టి యూసి సెక్రటరీ జనరల్ డాక్టర్ బి.జనక్ ప్రసాద్ డిమాండ్ చేశారు. కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్‌లను తక్షణమే రద్దు చేయాలని అలాగే 12వ వేతన ఒప్పంద చర్చలను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ బుధవారం కొత్తగూడెం కార్పొరేట్ కార్యాలయం ఎదుట జాతీయ కార్మిక సంఘాల సంయుక్త వేదిక ఆధ్వర్యంలో భారీ మహా ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా

**జనక్ ప్రసాద్ మాట్లాడుతూ**

కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లు కార్మికుల హక్కులను హరించే విధంగా ఉన్నాయని వాటిని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే సింగరేణి కార్మికుల ఎంతోకాలంగా పెండింగ్‌లో ఉన్న 12వ వేతన ఒప్పంద చర్చలను ఆలస్యం చేయకుండా వెంటనే ప్రారంభించి న్యాయమైన వేతన సవరణను అమలు చేయాలని యాజమాన్యాన్ని కోరారు.

కార్మికుల న్యాయమైన డిమాండ్లు నెరవేరే వరకు తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. అనంతరం సింగరేణి అధికారికి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి నాయకులతో పాటు ఏఐటి యుసి, సిఐ టియు, హెచ్ఎంఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయ నిధి వరం

- అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ ఫలాలు అందేలా నిరంతరం కృషి
- ప్రభుత్వ సంక్షేమ పథకాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలి
- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు
- రూ.2.17కోట్ల విలువచేసే సంక్షేమ చెక్కులను లబ్దిదారులకు అందించిన ఎమ్మెల్యే



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో(విశాల జ్యోతి):** పేదల సంక్షేమమే ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యతని అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందించడమే లక్ష్యమని కొత్తగూడెం శాసన సభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. బుధవారం కొత్తగూడెం క్లబ్బులో కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలోని కల్యాణ లక్ష్మి, షాదిముబారక్ పథకాలతో పాటు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా కల్యాణ లక్ష్మి, షాదిముబారక్ కింద 144 మంది లబ్ధిదారులకు రూ.1,60,00,704 విలువగల చెక్కులను, అలాగే నియోజకవర్గ పరిధిలోని మరో 143 మంది లబ్ధిదారులకు రూ.57,34,500 విలువచేసే సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఆయన చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆడబిడ్డల పెళ్లిళ్లకు తల్లిదండ్రులు అప్పులపాలు కాకూడదనే ఉద్దేశంతో ప్రవేశపెట్టిన కల్యాణ లక్ష్మి, షాదిముబారక్ పథకాలు పేద కుటుంబాలకు కొండంత అండగా నిలుస్తున్నాయని కొనియాడారు. ఆర్థిక ఇబ్బందుల వల్ల ఏ ఒక్క ఆడబిడ్డ పెళ్లి ఆగిపోకూడదనేదే ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశమన్నారు. అదేవిధంగా అనారోగ్యం ఆపద కాలంలో వైద్య ఖర్చుల నిమిత్తం ఇబ్బంది పడుతున్న పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక వరంగా మారిందని ఎంతో మంది ప్రాణాలను నిలబెడుతోందని హర్షం వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో పార్టీలకు రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు చేరేలా అధికారులు ప్రజాప్రతినిధులు నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. లబ్ధిదారులందరూ ఈ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకుని ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మేయర్ మూడ్ గణేష్, డిప్యూటీ మేయర్ లలిత కుమారి, గ్రంధాలయ చైర్మన్ వీరబాబు, సొసైటీ చైర్మన్ హనుమంతరావు, కార్పొరేషన్ కమిషనర్ సుజాత, తహసిల్దార్లు పుల్లయ్య, కృష్ణ ప్రసాద్, ప్రసాద్, కార్పొరేటర్లు, నాయకులు వాసిరెడ్డి మురళీ, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి అధికారుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

- అంబేద్కర్ సంక్షేమ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ బృందం డిమాండ్
- దీక్షా శిబిరాన్ని దర్శించి సంఘీభావం



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో(విశాల జ్యోతి):** సింగరేణి అధికారుల న్యాయమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలనిభారతరత్న అంబేద్కర్ సంక్షేమ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు సింగరేణి పరిరక్షణ సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ డిమాండ్ చేశారు. సుదీర్ఘ కాలంగా పెండింగ్ లో ఉన్న తమ న్యాయ మైన సమస్యలను పరిష్కరించే విధంగా యాజమాన్యం చర్యలు చేపట్టాలని కోరుతూ సింగరేణి అధికారులు సింగరేణి హెడ్ ఆఫీస్ ముందు చేపట్టిన దీక్ష శిబిరాన్ని బుధవారం మద్దెల శివకుమార్ బృందం పరామర్శించి సంఘీభావం తెలిపింది. ఈ సందర్భంగా మద్దెల శివకుమార్ మాట్లాడుతూ ప్రధాన సమస్యలైన పర్ఫామెన్స్ రిలేటెడ్ పే(పి అర్ పి), పే అప్‌గ్రేడేషన్ సమస్యతో పాటు తదితర సమస్యలను పరిష్కరించాల్సిన అవసరం ఉందన్నారు. అధికారుల సమస్యల పరిష్కార విషయంలో సింగరేణి యాజమాన్యం చోద్యం చూస్తున్నదని మండిపడ్డారు. సింగరేణి సంస్థలో అధికారులు తమ సమస్యల పరిష్కారం కోసం సమ్మెకు దిగడం దీక్షలు చేయడం ఇది మొట్ట మొదటిసారని ఇది చాలా శుభ పరిణామమని సింగరేణి చరిత్రలోనే ఇది ఒక చారిత్రాత్మక ఘట్టమని పేర్కొన్నారు. దీక్ష చేస్తున్న అధికారులను అభినందిస్తూ సింగరేణి యాజమాన్యం దిగివచ్చి పైన పేర్కొన్న న్యాయంరమైనటువంటి డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని లేకపోతే ఇది ప్రజా ఉద్యమంగా మారి ఉవ్వెత్తున ఎగిసిపడుతుందని భవిష్యత్తులో ఇది సింగరేణి సంస్థ మనుగడకే ఎంతో ప్రమాదకరమని హెచ్చరించారు. ప్రభుత్వ ఉద్యోగుల రిటైర్మెంట్ బెనిఫిట్ ల కనీస హక్కును కూడా పొందనీయకుండా చేయడం దారుణం అన్నారు. సంవత్సరాలు గడిచిన రిటైర్మెంట్ బెనిఫిట్ ఇవ్వకుండా ఉండడం ఈ పాలకుల అసమర్థతను తెలియజేస్తున్నదని అన్నారు. ఏ ఉద్యోగస్తుల కైనా రావలసిన కనీస హక్కులను బెనిఫిట్స్ను అందజేయకుండా ప్రభుత్వ ఖజానాను పూర్తిగా ఓటు బ్యాంకు రాజకీయాలకు మళ్లించడం ఎంతో దుర్మార్గమని ఆగ్రహం వ్యక్తం చేశారు. దాదాపు 80 మంది రిటైర్డ్ ఉద్యోగులు తమకు రావలసిన బెనిఫిట్స్ సుదీర్ఘకాలంగా అందక ఆత్మహత్యలు చేసుకున్న కూడా ఈ ప్రభుత్వాలకు ఏమాత్రం చలనం కలగడం లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం సింగరేణి యాజమాన్యం కళ్ళు తెరిచి ఉద్యోగస్తుల న్యాయమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలని లేనిచో తగిన మూల్యం చెల్లించవలసి వస్తుందని ఆచార్య డాక్టర్ మద్దెల హెచ్చరించారు. ఇదిలా ఉండగా ఈ దీక్షలో అధికారులు సునీల్ కుమార్, విజయ్ ప్రసాద్, హర్షద్, విజయకుమార్, భువనేశ్వరి, భావన, కోట శ్రీనివాసరావు కూర్చున్నారు. ఈ దీక్షా శిబిరాన్ని సందర్శించిన వారిలో ఆచార్య డాక్టర్ మద్దెలతోపాటు సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండా రమేష్, అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు మద్దెల ఆదర్శ్, జిల్లా నాయకులు సాయి కుమార్, కేదాసి కిరణ్, అఫ్రయిమ్ చింటూ తదితరులు ఉన్నారు.

# స్వాధీనం చేసుకున్న గంజాయి నిర్వీర్యం



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో(విశాల జ్యోతి):** న్యాయస్థానం ఉత్తర్వుల మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డ్రగ్ డిస్పోజల్ కమిటీ ఆధ్వర్యంలో 07 కేసులకు సంబంధించిన 948.478 కిలోల గంజాయిని తల్లాడ మండలం గోపాలపేట గ్రామంలోని ఎంఎస్ ఏడబ్ల్యూఎం కన్సల్టింగ్ లిమిటెడ్ ప్రాంగణంలో పూర్తిగా నిర్వీర్యం చేసి బూడిద చేసినట్లు జిల్లా ఎస్పీ, డ్రగ్ డిస్పోజల్ కమిటీ చైర్మన్ రోహిత్ రాజు బుధవారం తెలిపారు.నిర్వీర్యం చేసిన గంజాయి విలువ సుమారు రూ.4 కోట్ల 74 లక్షలు ఉంటుందని చెప్పారు. నిర్వీర్య ప్రక్రియలో పర్యావరణానికి ప్రజారోగ్యానికి ఎలాంటి హాని కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నట్లు పేర్కొన్నారు.డ్రగ్స్ నిర్మూలన ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని అన్నారు. గంజాయి మాదకద్రవ్యాల వినియోగం యువత భవిష్యత్తును నాశనం చేసుకోవడమే కాకుండా తల్లిదండ్రుల ఆశలను ఆవిరి చేస్తున్నారని పేర్కొన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.జిల్లాలో డ్రగ్స్ నిర్మూలనకు పోలీసులు ప్రత్యేక చర్యలు చేపడుతూ గంజాయిపై ఉక్కు పాదం మోపుతున్నారని తెలియజేశారు. మాదక ద్రవ్యాల క్రయ విక్రయాల గురించి తెలిసినట్లయితే సమాచారాన్ని పోలీస్ వారికి అందించవలసిందిగా విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా డ్రగ్ డిస్పోజల్ కమిటీ మెంబర్స్ కొత్తగూడెం సబ్ డివిజన్ డిఎస్పి ఆదినారాయణ, భద్రాచలం సబ్ డివిజన్ డిఎస్పి అరుణ్ కుమార్, పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

PRGI No: TGBIL/25/A0946
సమగ్ర తెలుగు దినపత్రిక

# మధ్యాహ్న భోజనం మెనూ అమలు జరగాల్సిందే

- జిల్లా విద్యాధికారి వాసంతి



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో(విశాల జ్యోతి):** మధ్యాహ్న భోజనం మెనూ తప్పనిసరిగా అమ లు జరిగేలా చూడాలని జిల్లా విద్యాధికారి వాసంతి అన్నారు. బుధవారంజిల్లా విద్యాధి కారి వాసంతి ప్లానింగ్ కోఆ ర్డినేటర్ సతీష్ కుమార్ తో కలిసి కొత్తగూడెం, చుంచుపల్లి మండలాల్లో పలు పాఠశాలలను ఆకస్మికంగా సందర్శించారు. రైటర్ బస్తిలో ఉన్న ప్రాథమిక పాఠశాలను సందర్శించి అక్కడ విద్యార్థులు తక్కువగా ఉండడాన్ని గమనించి ఎన్రోల్మెంట్ పెంచాలని సూచి ంచారు. విద్యార్థులకు జిల్లా విద్యా ధికారి తానే స్వయంగా టీచర్ గా మారి పాఠాలు బోధి ంచి సంయు క్త అక్షరాలు నేర్పి ంచడం జరి గింది. కొత్త గూడెం భవిత కేం ద్రాన్ని సందర్శించి అక్క డ విద్యా ర్థుల అభ్యసినా సామర్థ్యా లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశా రు. చుంచుపల్లి భవిత కేం ద్రాన్ని సందర్శించి విద్యార్థులు ఎక్కువ గా లేకపోవడానికి గమ నించి అందరూ హాజరయ్యేలా చూడాల ని తెలియజే శారు. విద్యార్థులకు ఇచ్చిన టిఎల్ఎం సామాగ్రిని తప్పని సరిగా ఉప యోగించాలని తెలియజేశారు.బాబు క్యాంపు ప్రాథమిక పాఠశాలను పరిశీలి ంచి అక్కడ ఉపా ధ్యాయుల యొక్క పాఠాలను విని తగు సూచనలు చేశా రు.ప్రభుత్వ ఉన్నత పాఠశాల, బాబు క్యాంపును పరిశీలించి అక్కడ మధ్యాహ్న భోజ నం పరిశీలించి తప్ప నిసరిగా మెనూ పాటించాల నివారాని కి3గుడ్లు అందించాలని సూచించారు.

# ఉద్యోగ విరమణ పొందిన జనరల్ మేనేజర్లకి ఆత్మీయ సన్మానం



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో(విశాల జ్యోతి):** సింగరేణి ప్రధాన కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్ నందు బుధవారం ఐ అండ్ పిఎం డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో డైరక్టర్(పి అండ్ పి) కే.వెంకటేశ్వర్లు పాల్గొని సింగరేణి సంస్థలోని ఈ అండ్ఎం, ఫైనాన్స్, ఐటి ఎక్స్ప్లోరేషన్ విభాగములలో వివిధ హోదాలలో పని చేసి పదవీవిరమణ పొందిన సింగరేణి సంస్థ జిఎం(ఈ అండ్ ఎం) యూజి మైన్స్ వై.రఘు రామి రెడ్డి, జిఎం(ఐటి) జి.రామ్ కుమార్ రావు, జిఎం(ఈ అండ్ఎం) టెక్నికల్ సర్వీస్ పి.మురళీకృష్ణ, జిఎం(ఎక్స్ప్లోరేషన్) వి.శివన్నరాయణ, జిఎం(ఎఫ్ అండ్ఏ) ఐఏ పి.శ్రీనివాసులు, జిఎం(ఈ అండ్ఎం)పి.రాజీవ్ కుమార్ లకు పుష్పగుచ్చాలని అందజేసి శాలువాలతో సత్కరించి జ్ఞాపికలను అందజేశారు.

ఈ సందర్భంగా డైరక్టర్ కే.వెంకటేశ్వర్లు, వివిధ డిపార్ట్మెంట్ల జనరల్ మేనేజర్లు మాట్లాడుతూ సింగరేణి సంస్థలో పలు పదవుల్లో వారు క్రమ శిక్షణతో అంకిత భావముతో విధులు నిర్వహించి స్నేహపూర్వకంగా అందరి మన్ననలు పొందారని అదే విధముగా సుమారు 35 సంవత్సరాల పైన సుధీర్ఘ కాలం పాటు వారి వారి విభాగాలలో చేసిన సేవలను గుర్తు చేస్తూ కొనియాడారు. పదవీ విరమణ అనంతరం వారి శేషజీవితం ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో గడపాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమములో జిఎం(సిపిపి) ఏ.మనోహర్, జిఎం(క్వాలిటి) ఏ.రవి కుమార్, జిఎం(సేఫ్టీ) కే.సాయిబాబు, జిఎం(సిహెచ్పి) పి.ఎలిషా, జిఎం(స్టోర్స్) కే.ప్రసాద రావు, జిఎం(పి అండ్ పి) జి.దేవేందర్, జిఎం(ఎంపి) టి.శ్రీనివాస రావు, జిఎం(ఐటి) బి.హరప్రసాద్, జిఎం(ఎడ్యుకేషన్) ఎస్.వెంకటాచారి ఇతర జిఎంలు అధికారులు పాల్గొన్నారు.

# పేదల కోసం భూ పోరాటాలను తీవ్రతరం చేస్తాం

- ఎన్ని ఇబ్బందులు ఎదురైనా వెనక్కి తగ్గేది లేదు
- సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు
- హనుమకొండ కలెక్టరేట్ ఎదుట వామపక్షాల పికెటింగ్
- అధికారులను అడ్డుకున్న శ్రేణులు, నాయకుల అరెస్టు



**హనుమకొండ జిల్లా, విశాలజ్యోతి:** హనుమకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా వామ పక్షాల పిలుపులో భాగంగా...పేదల కోసం భూ పోరాటాలను తీవ్రతరం చేస్తామని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. ఉదయం 9 గంటలకే కలెక్టరేట్ కు చేరుకున్న వామపక్షాల నాయకులు, కార్యకర్తలు అధికారులను, సిబ్బందిని కలెక్టరేట్ లోనికి వెళ్లకుండా అడ్డుకున్నారు. ఉదయం నుంచే పికెటింగ్ నిర్వహించడం ప్రధాన రోడ్డు పైనే వాహనాలు నిలిచిపోయాయి. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు మాట్లా డుతూ పేదల ఇళ్ళ స్థలాల సాధన కోసం ఎన్ని ఇబ్బందులు ఎదురైనా వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని అన్నారు. ఇళ్ళ స్థలాలకు పట్టాలు సాధించే వరకు ప్రభుత్వం, అధికారులు ఎన్ని అడ్డం కులు సృష్టించినా వెనకడుగు వేసే ప్రసక్తే లేదని అన్నారు. ప్రభుత్వ భూములను రియల్ ఎస్టేట్ మాఫియా, కబ్జాదారుల నుండి కాపాడి, ఆ భూములను పేదలకు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ భూములను పరిరక్షించేది రాష్ట్రంలో వామపక్షాలేనని అన్నారు. భూకబ్జాదారులు, రియల్ ఎస్టేట్ వ్యాపారుల నుండి ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా భూ పోరాటాలను నిర్వహిస్తున్నామని అన్నారు. అలాంటి భూములలో ప్రభుత్వం పేదలకు నివాస స్థలాలుగా కేటాయించి పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలనే తాము డిమాండ్ చేస్తున్నామని చెప్పారు. ప్రభుత్వం పేదలకు న్యాయం చేసే వరకు, వారి సమస్యలు పరిష్కారమయ్యే వరకు ప్రభుత్వ భూములను రియల్ ఎస్టేట్ మాఫియా, కబ్జాదారుల నుండి కాపాడి, ఆ భూములను పేదలకు పంపిణీ చేయాలని వారు కోరారు. పేదలను ఆదుకోవడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని, నిరుపేదలపై దాడులకు పాల్పడుతు న్నదని, పేదలపై ఆపాలని వారు తీవ్రంగా హెచ్చరించారు. అనంతరం పికెటింగ్ నిర్వహిస్తున్న వామపక్షాల నాయకులను సుబేదారి పోలీసులు అరెస్టు చేశారు. నాయకుల అరెస్టును అడ్డుకునేందుకు ప్రయత్నించగా వామపక్ష పార్టీల కార్యకర్తలకు, పోలీసులకు మధ్య తీవ్ర తోపులాట, ఉద్రిక్తత చోటు చేసుకుంది. ఈ సందర్భంగా తక్కళ్లపల్లి శ్రీనివాసరావుతో సహా వామపక్షాల నాయకులను అరెస్టు చేసి సుబేదారి పోలీస్ స్టేషన్ కు తరలిం చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ, సిపిఎం, ఎంసిపిఐ జిల్లా కార్యదర్శులు కర్రె బిక్షపతి, జి. ప్రభాకర్ రెడ్డి, ఎన్ రెడ్డి హంసా రెడ్డి, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి, రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్, మండ సదాలక్ష్మి, జిల్లా సహాయ కార్యదర్శులు మరియు వేయిలాది గుడిసె వాసులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్స్ డే




**కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా, విశాలజ్యోతి** లైన్స్ క్లబ్ ఆఫ్ గోలేటి స్పోర్ట్స్ ఆధ్వర్యంలో డాక్టర్స్ డే ను ఘనంగా జరిపారు ముందుగా డాక్టర్ సంగీత డాక్టర్ సుప్రియ లను సార్ వాళ్ళతో ఘనంగా సన్మానించారు. అనంతరం రోగులకు పండ్ల పంపిణీ చేశారు. అదేవిధంగా పోస్టర్ డే సందర్భంగ పోస్ట్ మాస్టర్ శ్రీనివాసులు ఘనంగా సన్మానించడం జరిగింది. అదేవిధంగా చార్టెడ్ అకౌంట్ డే సందర్భంగా ఫైనాన్స్ మేనేజర్ రవికుమార్ను అకౌంటెంట్ ఆఫీసర్ మధు కిరణ్ ను శాలువాలతో సన్మానించడం జరిగింది. రెబ్బెన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు పెన్నుల పంపిణీ చేయడం జరిగింది. అంగన్వాడి పాఠశాల ముందు మొక్కలు నాటడం జరిగింది అదేవిధంగా విద్యార్థులకు మొక్కలు పంపిణీ చేశారు. గోరటి ఎక్స్ రోడ్లో టిఫిన్లను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ గోలేటి స్పోర్ట్స్ అధ్యక్షులు దీకొండ సంజీవ్ కుమార్ సెక్రెటరీ ఉప్పులేటి శంకర్ లైన్స్ క్లబ్ ఆఫ్ గోలేటి స్పోర్ట్స్ డైరెక్టర్ మహేందర్ జెడ్ సి ఉజ్వల్ కుమార్ లతోపాటు ఉపాధ్యాయులు ఎం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సిద్ధమవుతున్న 'సామాజిక న్యాయ సమరభేరి'

- భువనగిరిలో జోరుగా ఏర్పాట్లు
- రాష్ట్రవ్యాప్తంగా కార్యకర్తల్లో ఉత్సాహం



**యాదాద్రి భువనగిరి, విశాలజ్యోతి :** జూలై 5న భువనగిరి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించనున్న 'సామాజిక న్యాయ సమరభేరి' బహిరంగ సభను విజయవంతం చేసేందుకు ఏర్పాట్లు యుద్ధప్రాతిపదికన కొనసాగుతున్నాయి. కార్యక్రమ ఇన్చార్జి వట్టే జానయ్య యాదవ్ పర్యవేక్షణలో సభా వేదిక నిర్మాణం, పార్కింగ్, తాగునీరు, విద్యుత్, భద్రత, ప్రజల రాకపోకలకు సంబంధించిన ఏర్పాట్లు వేగంగా జరుగుతున్నాయి. సభా ప్రాంగణంలో సామాజిక న్యాయ ఉద్యమానికి సంబంధించిన మహనీయుల చిత్రపటాలు, భారీ కటౌట్లు, ఆకర్షణీయమైన స్వాగత ద్వారాలు ఏర్పాటు చేయడంతో పాటు వేలాది మంది ప్రజలు హాజరయ్యేలా అన్ని వసతులు కల్పిస్తున్నారు. రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చే కార్యకర్తలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. గత నెల రోజులుగా గ్రామాలు, మండలాలు, నియోజకవర్గాల స్థాయిలో నిర్వహించిన విస్తృత ప్రచార కార్యక్రమాలకు ఈ మహాసభ పరాకాష్ఠగా నిలవనుంది. సామాజిక న్యాయం, సమాన అవకాశాలు, జనాభాకు తగిన రాజకీయ భాగస్వామ్యం వంటి అంశాలను ప్రజల్లోకి మరింత బలంగా తీసుకెళ్లే వేదికగా ఈ సభ నిలుస్తుందని నిర్వాహకులు భావిస్తున్నారు.

రాష్ట్రంలోని 33 జిల్లాల్లో పార్టీ శ్రేణులు విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తూ ప్రజలను సభకు ఆహ్వానిస్తున్నాయి. గ్రామ గ్రామాన ప్రచార యాత్రలు, సమావేశాలు, కరపత్రాల పంపిణీ, సోషల్ మీడియా ప్రచారం ద్వారా సభపై ఆసక్తిని పెంచుతున్నారు. జిల్లాల వారీగా వాహనాల ఏర్పాటు, ప్రతినిధుల సమన్వయం, వాలంటీర్ల నియామకం వంటి ఏర్పాట్లు కూడా పూర్తిచేసే దశకు చేరుకున్నాయి.సామాజిక న్యాయం సాధన దిశగా ఒక మైలురాయిగా నిలిచే ఈ 'సామాజిక న్యాయ సమరభేరి' తెలంగాణ రాజకీయాల్లో ప్రత్యేక చర్చకు దారితీసే సభగా మారుతుందనే అభిప్రాయం కార్యకర్తల్లో వ్యక్తమవుతోంది. రాష్ట్రం నలుమూలల నుంచి భారీ సంఖ్యలో ప్రజలు, సామాజిక న్యాయ ఉద్యమకారులు హాజరుకానున్న నేపథ్యంలో భువనగిరి వేదిక చారిత్రక సభకు సిద్ధమవుతోంది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ బందారపు నర్సయ్య గౌడ్, ఉపాధ్యక్షులు ఎల్లబోయిన ఓదేల్ యాదవ్, మహిళా అధ్యక్షురాలు పటేల్ వనజ అక్క, మహిళ వర్కింగ్ ప్రెసిడెంట్ నీరజ గౌడ్, భువనగిరి జిల్లా అధ్యక్షులు కొమిరిశెట్టి నరసింహులు,
కార్యదర్శి కొమ్ముల ప్రవీణ్ రాజ్, బత్తిని మీనా, శాలిని, కోట్ల వాసు దేవ్ ,సౌభాగ్య, వనజా, చింతకింది ఉషారాణి, బయ్య వెంకటేశ్వర్లు, నగేష్,బిక్షపతి ,తదితరులు పాల్గొన్నారు.

# పేకాట శిబిరంపై దాడి, కేసు నమోదు



**తొర్రూరు, విశాలజ్యోతి:** తొర్రూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు దాడి నిర్వహించి, అక్రమంగా పేకాట ఆడుతున్న ఏడుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు.నిందితుల వద్ద నుండి రూ.18,820/- నగదు, పేక ముక్కలు, 2 ద్విచక్ర వాహనాలు, 5 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.నిందితులపై సంబంధిత చట్టాల ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మహేందర్రెడ్డి తెలిపారు. ప్రజలు ఎటువంటి అక్రమ జూద కార్యకలాపాలకు పాల్పడవద్దని, మండలంలో ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ప్రజలు వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్ఐ మహేందర్ రెడ్డి కోరారు.

# ఎస్సై కొంక అశోక్ ను కలిసిన మాజీ సర్పంచ్ రజిత



**హన్మకొండ జిల్లా విశాలజ్యోతి:** హనుమకొండ జిల్లా అయినవోలు మండల పోలీస్ స్టేషన్లో నూతనంగా ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన కొంక అశోక్ ను, పెరుమాండ్లగూడెం మాజీ సర్పంచ్ పిడుగు రజిత యాదవ్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె నూతన ఎస్సై గా బాధ్యతలు విజయవంతంగా నిర్వహించాలని ఆకాంక్షిస్తూ ఎస్సై కొంక అశోక్కు నోట్బుక్స్, పెన్నులను అందజేశారు. ప్రజలకు స్నేహపూర్వక పోలీసింగ్ అందిస్తూ, శాంతిభద్రతల పరిరక్షణలో సమర్థవంతంగా విధులు నిర్వహించాలని కోరారు.ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టేలా సేవలందించాలని ఆకాంక్షించారు. ఆమె వెంట నాయకులు పిడుగు లింగయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరుమొక్కలను నాటి సంరక్షించాలి




**కొమరంభీం ఆసిఫాబాద్ జిల్లా విశాలజ్యోతి:** రెబ్బెన మండలంలోని గోలేటి గ్రామపంచాయతీ పరిధిలోని శ్రీ సేవాలాల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎఫ్ ఆర్ ఓ రమాదేవి మాట్లాడుతూ పర్యావరణాన్ని పచ్చదనం పెంపొందించుటకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని నాటి నా మొక్కను ప్రతి ఒక్కరు కాపాడుకోవాలని సూచించారు. ట్రస్ట్ సభ్యులు మాట్లాడుతూ ప్రతి ఒకరు పర్యావరణాన్ని పరిరక్షించడంలో బాధ్యతగా తీసుకొని మొక్కలు నాటాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తిర్యాని రేబ్బెన ఇంచార్జి ఎఫ్ఆర్ఓ రమాదేవి గోలేటి ఎస్బిఐ బ్రాంచ్ మేనేజర్ రమేష్ ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు

# జాతీయ కార్మిక సంఘాల నిరసన



**కొమరంభీం ఆసిఫాబాద్ జిల్లా విశాలజ్యోతి:** బెల్లంపల్లి ఏరియాలోని 12వ జాతీయ బొగ్గు వేతన ఒప్పంద ఎన్ సి డబ్ల్యూ ప్రక్రియను తక్షణమే ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ, జాతీయ బొగ్గు పరిశ్రమ ఉమ్మడి కార్యాచరణలో భాగంగా బుధవారం ఖైరాగడా ఓపెన్ కాస్ట్ వద్ద జాతీయ కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని మేనేజర్ సునీల్ కు కార్మిక సంఘా నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ కైరవుడా పేట్ కార్యదర్శి మారం శ్రీనివాస్ కిరణ్ బాబు. ఐ ఎన్ టి యు సి నాయకులు భాస్కర్ కుమార్ చిన్నయ్య హెచ్ఎంఎస్ నాయకులు వెంకటేష్ పాల్గొన్నారు.

# ధర్మాజీపేట వాసుల రవాణా కష్టాలకు చెక్!

**-గ్రామానికి ఈవీ ఆటో విరాళం ఇచ్చిన శ్రీ స్వామి సమర్థ మహారాజ్**

**-సాయిబాబా ఆలయం వద్ద ఘనంగా పూజా కార్యక్రమాలు.. పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ , ప్రముఖులు**



**దుబ్బాక,జులై 01:**దుబ్బాక మున్సిపల్ పరిధిలోని ధర్మాజీపేట గ్రామ ప్రజల సుదీర్ఘ రవాణా ఇబ్బందులకు ఎట్టకేలకు తెరపడింది. గ్రామంలో సరైన రవాణా సౌకర్యం లేక స్థానికులు పడుతున్న అవస్థలను తెలుసుకున్న ఆధ్యాత్మిక వేత్త శ్రీ స్వామి సమర్థ మహారాజ్ మానవత్వంతో స్పందించారు. గ్రామస్తుల సౌకర్యార్థం ఆయన తక్షణమే ఒక సరి కొత్త ఈవీ (ఎలక్ట్రిక్) ఆటో వాహనాన్ని గ్రామానికి బహూ కరించి తన ఉదారతను చాటుకున్నారు.ఈ నూతన వాహనానికి ధరా ్మజీపేటలోని శ్రీ సాయిబాబా ఆలయం వద్ద శాస్త్రోక్తంగా ప్ర ్తేక పూజలు నిర్వహించి, వైభవంగా ప్రజాప్రతినిధుల సమక్షంలో ప్రారంభోత్సవంగ్రామస్తుల సమక్షంలో ఎంతో వేడుకగా జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, ప్రజాప్రతినిధులు పాల్గొని వాహనాన్ని ప్రారంభించారు.మున్సిపల్ చైర్మన్ శ్రీరామ్ సంగీత రవీందర్ మాట్లాడుతూ.. ప్రజల సమస్యను గుర్తించి ఇంతటి గొప్ప నిర్ణయం తీసుకున్న స్వామి సమర్థ మహారాజ్ సేవలను కొనియాడారు.ఈ వాహనం గ్రామస్తులకు ఎంతో ప్రయోజనకరంగా మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

వైస్ చైర్ పర్సన్ ఆస సులోచన స్వామి మాట్లాడుతూ.. పర్యావరణహితమైన ఈవీ ఆటోను అందించడం అభినందనీ యమన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్లు మెరుపుల సాయి కుమార్ గౌడ్, గోవిందుగారి శోభారాణి విష్ణువర్ధన్ రెడ్డి, వనం రమేష్, పీఏసీఎస్ డైరెక్టర్ వనం రేణుక అశోక్, ప్రజా ప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.తమ రవాణా కష్టాలను తీర్చిన శ్రీ స్వామి సమర్థ మహారాజ్ కి, కార్యక్రమానికి విచ్చేసిన ప్రజాప్రతినిధులకు ధర్మాజీపేట ప్రజలు ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య

**- మాటేడు గ్రామ సర్పంచ్ సునీల్**



**మహబూబాబాద్ జిల్లా, విశాలజ్యోతి:** మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం మాటేడు గ్రామ సర్పంచ్ సునీల్ కుమారుడు హర్షవర్ధన్ ను బుధవారం మాటేడు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో చేర్పించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య, మెరుగైన అందుబాటులో ఉన్నాయని, ప్రతి ఒక్కరు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని పిలుపునిచ్చారు. తమ కుమారుడిని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించే ఆర్థిక స్తోమత ఉన్నప్పటికీ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందుతుందనే నమ్మకంతో తమ పాఠశాలలో చేర్పించిన సర్పంచ్ ఉపాధ్యాయ బృందం ప్రత్యేకంగా అభినందించారు. పలువురికి ఆదర్శంగా నిలుస్తున్న సర్పంచ్ సునీల్ తీసుకున్న నిర్ణయం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ఎన్యుమరేషన్ పత్రాల పంపిణీలో వేగం పెంచాలి

**- బీఎల్వోలు తప్పక కిట్లను వినియోగించుకోవాలి**

**- ఎన్యుమరేషన్ ఫారం నింపితేనే ఓటు**





**సిద్దిపేట - జులై 01 :**ఓటరు జాబితా పారదర్శకత, ప్రత్యేక సమగ్ర సవరణ (సర్ ) పై బుధవారం సిద్దిపేట పురపాలక సంఘం కార్యాలయంలో జిల్లా కలెక్టర్ హైమావతి ఆదేశాల మేరకు మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్ , సూపర్వైజర్లు, బీఎల్వో ( బూత్ లెవెల్ ఆఫీసర్) లతో ఆర్డీవో సదానందం సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ.. సిద్దిపేట పట్టణంలో ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీలో వేగం పెంచాలని, జులై 2వ తేదీ సాయం త్రంలోపు ఫారాల పంపిణీ 95 శాతం పూర్తి చేయాలనీ ఆదేశి ంచారు.ప్రతి ఓటరుకు ఎన్యుమరేషన్ ఫారం అంద జేయడం సూపర్ వైజర్ లు,బీఎల్వో ల కర్తవ్యమని అన్నారు. ప్రతి ఓటరు ఎన్యుమరేషన్ ఫారాన్ని క్షుణ్ణంగా చదివి పూరించాలని వాటిని తప్పనిసరగా బీఎల్వో లకు అందజేయాలని లేని పక్షంలో ఓటర్ జాబితాలో పేరు గల్లంతయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు.ఇట్టి విషయాలను సంబంధిత అధికారులు ప్రజలకు స్పష్టంగా తెలియ జేయాలని చెప్పారు. ప్రత్యేక సమగ్ర సవరణ జాబితాలో పేరు ఉండాలంటే ఎనిమరేషన్ ఫారం తప్పకుండా పూరించలన్నారు. ఎన్యుమరేషన్ పత్రాలు పంపిణీ చేసే సమయంలో బీఎల్వో లకు అందజేసినటువంటి కిట్లను తప్పకుండా ధరించాలని సూచించారు.ఎన్నుమరేషన్ పత్రాలు నింపిన వారి వివరాలతో మా ్ర తమే ముసాయిదా ఓటర్ జాబితా తయారవుతుందని చెప్పారు. గడ ువులోగా సమాచారం అందించనటువంటి అధికారులపై శాఖ పరమైన చర్యలు తీసుకోబడతాయని ఈ సందర్భంగా హెచ్చరిం చారు.సూపర్వైజర్లు,బీఎల్వోలకు పట్టణంలో అన్ని వార్డులలోని బీఎల్ఎ ( బూత్ లెవెల్ ఏజెంట్లు) లు అందుబాటులో ఉన్నారని చెప్పారు. అందరూ కలిసి పూర్తి సమాచారాన్ని త్వరగా అందిం చాలన్నారు.పత్రాల పంపిణీ, వివరాల నమోదు ప్రక్రియ, సేకర ణను నిర్ణిత గడువులోగా పూర్తి చేసి సిద్దిపేట మున్సిపాలిటీకి మంచి పేరు తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ప్రతి వార్డులో హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేయాలని సూపర్వైజర్ లకు సూచించారు.బీఎల్వో లు కచ్చితంగా ఆబ్సెంట్ షిఫ్ట్ డెత్ (ఏ ఎస్ డీ ) పట్టికను తయారుచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైని డిప్యూటీ కలెక్టర్ భవ్య,ఎమ్మార్వో హరికిరణ్,మున్సిపల్ అధికా రులు, సూపర్వైజర్లు,బీఎల్వో లు ఉన్నారు.

# తాజా నోటిఫికేషన్ తో పారామెడికల్ అభ్యర్థులకు అన్యాయం

**- పారా మెడికల్ అసోసియేషన్**

**- నిమ్స్ నోటిఫికేషన్ వెనక్కి తీసుకోవాలి**

**- లేకపోతే మా కార్యచరణ చాలా తీవ్రంగా ఉంటుంది**





**హైదరాబాద్, విశాలజ్యోతి :** టిమ్స్ పారా మెడికల్ ఉద్యోగ నియామక తాజా నోటిఫికేషన్ లో కేవలం బిఎస్సి అభ్యర్థులకే అర్హత కల్పించి ఎన్నో సంవత్సరాలుగా పారా మెడికల్ రంగంలో సేవలు అందిస్తున్న పారామెడికల్ డిప్లమా అభ్యర్థులను నోటిఫికేషన్ లో చేర్చకుండా అన్యాయం చేయడం పారా మెడికల్ అసోసియేషన్ తీవ్రంగా ఖండిస్తుంది అని అన్నారు.సోమాజిగూడ,ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో అసోసియేషన్ ప్రతినిధులు బండి రాజు,ప్రవీణ్, రమా శంకర్,రహిమా సుల్తానా,మానస, మధువన్, నరసింహులు,సుమన్,సురేష్,శివ పాల్గొని మాట్లాడారు.తాజా నోటిఫికేషన్ ను పునసమీక్షించి పారా మెడికల్ డిప్లొమా అభ్యర్థులకు నోటిఫికేషన్ తో ఉద్యోగ అర్హత కల్పించాలన్నారు. ఇప్పటికే పలుమార్లు డిఎంఏ, డి ఎం హెచ్ ఓ, నిమ్స్ డైరెక్టర్ లను కలిసి తమ వినతి పత్రాన్ని అందజేశామన్నారు.ఉద్యోగ నియామకాలకు జూలై 6 వరకే సమయం ఉన్నందున వెంటనే ముఖ్యమంత్రి,ఆరోగ్యశాఖ మంత్రి అధికారులతో చర్చించి జీవోలో మార్పులు,చేర్పులు చేయాలన్నారు.3 వ తేదీ వరకు ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన లేకుంటే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పారా మెడికల్ సిబ్బంది జేఏసీగా ఏర్పడి రాష్ట్రవ్యాప్తంగా నిరావదిక విధుల బహిష్కరణకు వెళ్తామని హెచ్చరించారు.

# వనపర్తి జిల్లా కేంద్ర అభివృద్ధికి మరో కీలక అడుగు

**■ ఐటీ టవర్ నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే మేఘారెడ్డి**



**వనపర్తి జిల్లా ప్రతినిధి జులై 01 :**వనపర్తి జిల్లా కేంద్రంలో రూ.22 కోట్ల వ్యయంతో నిర్మించనున్న ఆధునిక ఇంటిగ్రేటెడ్ టవర్ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ వనపర్తి పట్టణాన్ని ఆధునిక నగరంగా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. వనపర్తి జిల్లాను సాంకేతిక రంగంలో ముందంజలో నిలిపేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగుతోందన్నారు. ఐటీ టవర్ నిర్మాణం ద్వారా జిల్లా యువతకు స్థానికంగానే ఐటీ రంగంలో ఉపాధి అవకాశాలు లభించనున్నాయన్నారు. ఉద్యోగాల కోసం విదేశాలకు వెళ్లాల్సిన అవసరం తగ్గి, యువత తమ స్వస్థలంలోనే ఉద్యోగాలు పొందే అవకాశం కలుగుతుందన్నారు. సాఫ్ట్‌వేర్ కంపెనీలు, స్టార్టప్ సంస్థలు వనపర్తికి రావడానికి ఈ టవర్ కీలక వేదికగా మారనుందని తెలిపారు. అత్యాధునిక సదుపాయాలతో నిర్మించబడనున్న ఈ ఐటి టవర్ ద్వారా డిజిటల్ సేవలు మరింత విస్తరించడంతో పాటు కొత్త పెట్టుబడులు జిల్లాకు ఆకర్షిత మవుతాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని వనపర్తిని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు తాను కట్టుబడి ఉన్నానని ఎమ్మెల్యే తెలిపారు. ఐటి టవర్ నిర్మాణానికి 22 కోట్ల రూపాయలను మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డికి, ఐటీ శాఖ మాత్యులు శ్రీధర్ బాబుకు ఎమ్మెల్యే ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మాధవి రమేష్, వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, పట్టణ అధ్యక్షులు కదిరే రాములు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బ్రహ్మాచారి, బి కృష్ణ, పట్టణ మున్సిపల్ కౌన్సిలర్లు, మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, సింగల్ విండో అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, డైరెక్టర్లు, సంబంధిత అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక సమగ్ర సవరణ ను అందరూ సద్వినియోగం చేసుకోండి

**■ ఎన్యూమరేషన్ ఫారాలను సమగ్రంగా పూరించి బిఎల్ఓ లకు అందజేయండి**

**■ ఎన్యూమరేషన్ ఫారం నింపి ఇవ్వని వారి పేర్లు ఓటర్ జాబితా ఉండదు**

**■ : డి సుబ్రమణ్యం, వనపర్తి ఆర్డిఓ**



**వనపర్తి జిల్లా ప్రతినిధి, జులై 01 :**ప్రత్యేక సమగ్ర సవరణ (స్పెషల్ ఇంటెన్స్ రివిజన్) ప్రక్రియలో భాగంగా బిఎల్వోలు ఇప్పటికే ఇంటింటికి తిరిగి ఇచ్చిన ఎన్యూమరేషన్ ఫారం లను 2002 ఓటరు జాబితా లోని వివరాల ఆధారంగా పూరించి ప్రస్తుత ఫోటో జత చేసి బిఎల్ఓ లకు ఇవ్వాలని వన పర్తి ఆర్డిఓ సుబ్రహ్మణ్యం ప్రజలను కోరారు. బుధవారం ఆర్డీవో కార్యాలయంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియపై నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎస్ ఐ ఆర్ పై ఆర్డీవో మాట్లాడుతూ ఇప్పటివరకు ఓటరుగా ఉండి గత ఎన్నికలలో ఓటు హక్కు వినియోగించుకున్న ఓటర్లు సైతం బిఎల్ఓ లు ఇచ్చిన ఎన్యుమరేషన్ ఫారం ను నింపి ఇవ్వాల్సి ఉంటుందని, లేనిపక్షంలో కొత్తగా ఏర్పాటు చేయబోయే ఓటరు జాబితాలో పేరు నమోదు చేయబడదని, అందుకు ప్రజలు, విద్యావంతులు, వివిధ శాఖల ఉద్యోగస్తులు విధిగా

బి ఎల్ వో ల ద్వారా ఆయా వార్డుల్లో పంపిణీ చేసిన ఎన్యూమరేషన్ ఫారం ను జాగ్రత్తగా పరిశీలించి 2002 లో ఓటర్లు అయి ఉంటే వారంలో 1, 3వ భాగాలను పూరించి లేటెస్ట్ ఫోటో జత చేసి ఫారం పై సంతకం చేసి ఒక కాపీ బీఎల్ఓ కి అందజేయాలని, మరో కాపీని బిఎల్ఓ వద్ద రిసిప్ట్ గా రాయించుకుని వారి వారి వద్ద ఉంచుకోవాలని ఆర్డీవో తెలిపారు. ఎన్యుమరేషన్ ఫారం ను నింపడంలో ఏమైనా ఇబ్బందులు, సందేహాలు ఉంటే బిఎల్ఓ లను అడిగి వారి సూచనల మేరకు ఫారం నింపాలని ఆర్డీవో తెలిపారు. వనపర్తి జిల్లాలో 2,75, 570 ఓటర్లు ఉండగా జూలై 1 వరకు 236, 060 ఏనుమరేషన్ ఫారాలను బి ఎల్ వో ల ద్వారా ఇంటింటికి తిరిగి పంపిణీ చేయడం జరిగిందని, మిగిలిన ఫారాలను సైతం గురువారంలోగా పంపిణీ చేసి 100% చేస్తామని తెలిపారు. ఫారము నింపడంలో బిఎల్ఓ లకు పూర్తి శిక్షణ ఇవ్వడం జరిగి ందని, ఎన్యుమరేషన్ ఫారాలు తిరిగి ఇచ్చిన వాటిని పరిశీలించి జులై 31 నాటికి ముసా యిదా ఓటరు జాబితా సిద్ధం చేసి అన్ని పో లింగ్ కేంద్రాల్లో ఉంచడం జరుగుతుం దన్నారు. ఓటర్లందరూ విధిగా ఓటర్ జాబి తాలో తమ పేరు ఉందో లేదో పరిశీలి ంచుకోవాలని. ఒకవేళ పేరు లేకుంటే ఆర్డీఓ కు అప్పీల్ చేసుకొని జాబితాలో పేరు నమోదు అయ్యే విధంగా చూసుకో వాలన్నారు. అక్టోబర్ ఒకటో తేదీ 2026 నాడు తుది ఓటరు జాబితా ప్రకటించడం జరుగు తుందన్నారు.అక్టోబర్ 1, 2026 నాటికి 18 సంవత్సరాల వయస్సు పూర్తీ చేసుకోబోయే యువతీ యువకులు సైతం ఫారం 6 ను పూరించి బిఎల్ఓ లకు జూన్ 24 లోపు అందించాలని సూచించారు. ముసాయిదా ఓటరు జాబితాలో పేర్ల లో తప్పుల సవరణ, చిరునామా తదితర ఏమైనా మార్పులు, చేర్పులు చేయాలనుకుంటే ఫారం 8 నింపి అందజేయాలని ఆర్డీవో సూచించారు.

"VISHALA JYOOTHI" vide PRGI Registration No. "TGBIL/25/A0946" Printed by Published by DEVENDAR KUNTA on behalf of DEVENDAR KUNTA, printed atHAMARA WARANGAL PRINTERS AND GRAPHICS, H.NO: 25-8-182,BABUJI NAGAR, KAZIPET, WARANGAL, TELANGANA - 506003. and published at H.NO. 4-123/1,KUNTA WADA,RAIPARTHY, WARANGAL, TELANGANA - 506314. Editor DEVENDAR KUNTA, Cell : 9440711117.

PRGI No: TGBIL/25/A0946
# విశాలజ్యోతి
సమగ్ర తెలుగు దినపత్రిక
గురువారం,
జూలై 02 2026



# ఇది 'జల' వరమా లేక కలవరమా జూన్‌లో నిరాశ్ట ఆశలన్నీ జులై పైనే!



**హైదరాబాద్ :** నైరుతి రుతుపవనాలు ఆలస్యం అవడంతో ఆశించినంతగా వర్షాలు కురవడం లేదు. దీంతో రెండు తెలుగు రాష్ట్రాల్లో ఆయకట్టు రైతులను జూన్ నెల నిరాశపరిచింది. కృష్ణా, గోదావరి బేసిన్లలో ఇప్పటి వరకు కూడా ప్రవాహాలు కనిపించకపోవడం, ఆలమట్టి జలాశయంలోకి జూన్ ఆఖరు వరకు చుక్కనీరు రాకపోవడం దశాబ్దాలకాలం తర్వాత ఇప్పుడే అవడంతో ఆందోళన కలిగిస్తోంది. 2014-15 జూన్‌లో ఆలమట్టిలోకి కేవలం 0.23 టీఎంసీ మాత్రమే రాగా, 2016-17 0.69 టీఎంసీ వచ్చింది. ఈ సంవత్సరం కరవైంది. జూన్?లో ఆలమట్టిలోకి ప్రవాహం మొదలైతే జులైలో దిగువకు విడుదల చేసే అవకాశం ఉండేది. కానీ ప్రస్తుతం అలాంటి పరిస్థితి లేదు. ఈ నేపథ్యంలో తెలుగు రాష్ట్రాల్లోని ఆయకట్టుకు, తాగునీటి అవసరాలకు జులై నెల కీలకం రానుంది. 100 టీఎంసీలు వస్తేగానీ దిగువకు విడుదల లేదు : కృష్ణా బేసిన్‌లో ప్రధాన ప్రాజెక్టుల కింద దాదాపుగా 40 లక్షల ఎకరాలకు పైగా ఆయకట్టు ఉంది. ఏడాది క్రితం జూన్? నెలఖారి నాటికి 88 టీఎంసీల నీరు నిల్వ ఉంది. ఇపుడు కేవలం 21.5 టీఎంసీలు మాత్రమే ఉంది. ఆలమట్టిలోకి కనీసం 100 టీఎంసీలు వస్తేగానీ దిగువకు నీటి విడుదల ప్రారంభం కాదు. దిగువ ప్రాంతంలో ఉన్న నారాయణపూర్‌లోనూ గత ఏడాది కంటే తక్కువ నిల్వలు ఉన్నాయి. భీమాలోనూ ప్రవాహం లేదు. తుంగభద్రలోకి ఇప్పటివరకు వచ్చింది కేవలం 0.4 టీఎంసీ మాత్రమే. ఈ ప్రాజెక్టులోకి వంద టీఎంసీలకు మించి నీరు వస్తేగానీ గేట్లు ఎత్తి శ్రీశైలం జలాశయంలోకి విడుదల చేస్తారు. జూరాలలోకి స్థానికంగా కురిసిన వర్షంతో నామమాత్రంగా నాలుగు టీఎంసీలు మాత్రమే వచ్చింది. జూరాల ఆయకట్టుతోపాటు నెట్టెంపాడు, భీమా ఆయకట్టు అవసరాలకు కూడా ఎగువ నుంచి రావాల్సిందే. శ్రీశైలం ప్రాజెక్టులో 5.2 టీఎంసీలు మాత్రమే : రెండు తెలుగు రాష్ట్రాలకు కీలకమైన ప్రాజెక్టు శ్రీశైలం. స్థానికంగా కురిసిన వర్షాలకు ఇప్పటివరకు 5.2 టీఎంసీలు మాత్రమే వచ్చి చేరింది. గత ఏడాది ఈ ప్రాజెక్టులో ఈ సమయానికి 152 టీఎంసీలు ఉండగా ప్రస్తుతం 42 టీఎంసీలే ఉన్నాయి. రాష్ట్రంలో కల్వకుర్తి, నాగార్జున సాగర్ ఎడమకాలువ, ఎలిమినేటి మాధవరెడ్డి ప్రాజెక్టు, ఆంధ్రప్రదేశ్?లో ఎస్సార్బీసీ, నాగా ర్జున సాగర్ కుడికాలువతో పాటు కృష్ణా డెల్టా అంతా శ్రీశైలంపైనే ఆధారపడి ఉంది. మిగులు జలాల ఆధారంగా నిర్మించిన హంద్రీనీవా, తెలుగుగంగ ఇలా అనేక ప్రాజెక్టుల కింద ఆయకట్టుకు కృష్ణ నది ప్రవాహమే దిక్కు. బచావత్ ట్రైబ్యునల్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించిన 811 టీఎంసీలలో 450 టీఎంసీలు ఎగువ నుంచి రావాల్సిందే. తెలుగు రాష్ట్రాల్లో ఆయకట్టు ఆలమట్టి, తుంగభద్ర నుంచి రావాల్సిన ప్రవాహం ప్రత్యేకించి ఆలమట్టిపై ఎక్కువగా ఆధారపడి ఉంది. కానీ ప్రస్తుత పరిస్థితులు ఆశాజనకంగా లేకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. గోదావరి బేసిన్‌లో పరిస్థితి ఇలా : గోదావరి బేసిన్?లో పరిస్థితి కూడా నిరాశజనకంగానే ఉంది. శ్రీరామసాగర్‌లోకి జూన్ నెలలో ఒక టీఎంసీ మాత్రమే వచ్చింది. ఈ ప్రాజెక్టు కింద తొమ్మిది లక్షల ఎకరాలకు పైగా ఆయకట్టు ఉంది. నిజాంసాగర్?లోకి చుక్కనీరూ రాలేదు. మిడ్‌మానేరు, లోయర్?మానేరు, ఎల్లంపల్లి, కడెం అన్ని ప్రాజెక్టులలో పరిస్థితి ఇలానే ఉంది. నిరాశపరిచిన జూన్ నెల : తెలంగాణలో జూన్‌లో 385 మండలాల్లో వర్షాలు లేవు. జూన్ నెలాఖరు మంగళవారం కురిసిన వర్షం పూర్తిగా నిరాశ పరిచింది. రుతుపవనాలు 8న రాష్ట్రంలోకి ప్రవేశించాయి. తెలంగాణలో మొత్తం 131.4 మి.మీల వర్షపాతం నమోదు కావాలి. 111.6 మి.మీ నమోదైంది. ఐదు జిల్లాల్లో 50 శాతానికిపైగా లోటు ఉంది. గడిచిన ఐదారు రోజులుగా కురిసిన ఓ మోస్తరు వర్షాలతో కొన్ని జిల్లాల్లో లోటు శాతం కొంత వరకు తగ్గింది. ఖమ్మం, ములుగు, నల్గొండ, నారాయణపేట, నాగర్‌కర్నూల్, రంగారెడ్డి, సూర్యపేట జిల్లాల్లో మాత్రం సాధారణంగా కంటే కొంచెం ఎక్కువగా వర్షాలు పడ్డాయి.

# రైతు ఆశీర్వాద సభ కాదు.. శాపనార్థాల సభ



**నిజామాబాద్ :** రైతులను అడుగడుగునా ద్రోహం చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రైతులు తగిన బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి ( ) అన్నారు. బుధవారం నిజామాబాద్ జిల్లాలోని వేల్పూర్‌లోని ఆయన నివాసంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. రైతు ఆశీర్వాద సభ అంటూ నిర్వహించిన సమావేశంలో బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌ను తిట్టడమే లక్ష్యంగా తన ప్రసంగాన్ని కొనసాగించారని ఆరోపించారు. ప్రజాధనంతో సభలు ఏర్పాటు చేసి ఆశీర్వాద సభను శాపనార్థాల సభగా మార్చారని దుయ్యబట్టారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా రైతులను మోసం చేస్తున్నాడని రేవంత్ రెడ్డిపై విరుచుకుపడ్డారు. మోసంచేసే పార్టీని ఏ విధంగా రైతులు ఆశీర్వాదిస్తారని పేర్కొన్నారు. 2018 లో కొడంగల్ లో ఓడిపోతే రాజకీయ సన్యాసం తీసుకుంటానన్న రేవంత్ రెడ్డి మూడు నెలల్లో ఎంపీ ఎలక్షన్లో నిలబడటం సిగ్గుచేటన్నా రు. ఓటుకు నోటు కేసులో దొరికిన దొంగని విమర్శించారు. కళ్యాణ లక్ష్మి కింద తులం బంగారం ఇస్తానన్న హామీ ఏమైందని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు మూడు లక్షల పెళ్లిళ్లు అయ్యాయని గుర్తు చేశారు. లబ్దిదారులకు వడ్డీతో చెల్లించాలని డిమాండ్ చేశారు.

# హైటెక్ డ్రోన్ పోలీసింగ్.. గంజాయి సేవిస్తున్న వారిపై ప్రత్యేక నిఘా



**హైదరాబాద్, జులై 1 :** మల్కాజిగిరి కమిషనరేట్ పరిధిలో పోలీసులు హైటెక్ డ్రోన్ పోలీసింగ్‌ను మరింత విస్తృతంగా అమలు చేస్తున్నారు. ముఖ్యంగా సరూర్‌నగర్ చెరువు పరిసర ప్రాంతాల్లో డ్రోన్ల సహాయంతో కట్టుది ట్టమైన నిఘా ఏర్పాటు చేశారు. గంజాయి సేవించడం, మాదకద్రవ్యాల వినియోగం వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలను అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు. సరూర్‌నగర్ చెరువు పరిసర ప్రాంతాల్లో కొంతమంది యువకులు గుంపులుగా చేరి గంజాయి సేవిస్తున్నారనే సమాచారంతో పోలీసులు కొత్త వ్యూహాన్ని అమలు చేస్తున్నారు. డ్రోన్ టెక్నాలజీ ద్వారా అనుమానాస్పద ప్రాంతాలను నిరంతరం పర్యవేక్షిస్తూ, అనుమానితుల కదలికలను ఎప్పటికప్పుడు గమనిస్తున్నారు. తాజాగా డ్రోన్ నిఘాలో భాగంగా ఓ ఆటోలో కూర్చుని గంజాయి సేవిస్తున్న కొందరు యువకులు పోలీసుల దృష్టికి వచ్చారు. డ్రోన్ ద్వారా అందిన ప్రత్యక్ష దృశ్యాలను పరిశీలించిన అధికారులు వెంటనే సంబంధిత పోలీసు బృందాలకు సమాచారం అందించారు. అలర్ట్ అయిన పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని గంజాయి సేవిస్తున్న పలువురిని అదుపులోకి తీసుకున్నారు. సాధారణంగా గుర్తించడం కష్టమయ్యే ప్రాంతాల్లో కూడా డ్రోన్ గస్తీ వల్ల నిఘా సాధ్యమవుతోందని అధికారులు చెబుతున్నారు. చెరువులు, పార్కులు, ఖాళీ ప్రదేశాలు, జనసంచారం తక్కువగా ఉండే ప్రాంతాల్లో డ్రోన్ల సహాయంతో పర్యవేక్షిస్తు న్నారు. మాదకద్రవ్యాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించిన మల్కాజిగిరి పోలీసులు, డ్రోన్ టెక్నాలజీని సమర్థ వంతంగా వినియోగిస్తూ నేర చర్యలను మరింత బలోపేతం చేస్తున్నారు.

# కష్టపడితే తెలంగాణలో అధికారం మనదే



**హైదరాబాద్ :** కమల దళపతి నితిన్ నబీన్ తెలంగాణ రాష్ట్ర పర్యటన విజయవంతంగా ముగిసింది. కాషా య శ్రేణుల్లో నూతనుత్తేజాన్నీ నింపింది. కాంగ్రె స్ రహిత తెలంగాణ సాకారమే లక్ష్యంగా పనిచే యాలని శ్రేణులకు నితిన్ నబీన్ పిలుపుని చ్చారు. 3 ముఖ్యమైన తీర్మానాలకు రాష్ట్ర కార్యవర్గం ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. తెలంగాణలో అధికారమే లక్ష్యంగా పెట్టుకున్న భారతీయ జనతా పార్టీ కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై దూకుడు పెంచేందుకు సిద్ధమైంది. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ నేతలను అడుగడు గునా నిలదీయాలని పార్టీ నిర్ణయించుకుంది. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఘట్‌కేసర్‌లో జరిగిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సమావేశాల్లో రాజకీయ తీర్మానంలో భాగంగా తెలంగాణలో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలన విధానాలు, ఇచ్చిన హామీల అమలులో వైఫల్యాలు, శాంతిభద్రతల క్షీణత వంటి అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. రైతులకు అండగా ఉండాలి : రాబోయే రోజుల్లో బీజేపీ ప్రత్యామ్నాయ శక్తిగా ఎదిగేలా అనుసరించాల్సిన వ్యూహాలను ఖరారు చేస్తూ మొదటి తీర్మానం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 12 ఏళ్ల పాలనకు ధన్యవాదాలు తెలుపుతూ రెండో తీర్మానం ప్రవేశపెట్టారు. 12 ఏళ్ల సుపరిపాలనను కొనియాడుతూ కార్యవర్గం ఘనంగా విజయోత్సవ తీర్మానం ఆమోదించింది. తెలంగాణలోని రైతులకు అండగా ఉండాలని కాషాయ పార్టీ నిర్ణయించింది. ప్రజా సమస్యలపై ఉద్యమమే : రైతు రుణమాఫీ పూర్తిస్థాయిలో అమలు కాకపోవడం, రైతు భరోసా పెట్టుబడి సాయం సకాలంలో అందకపోవడం, పంట నష్టపరిహారం చెల్లింపుల్లో నిర్లక్ష్యం సాగునీటి కష్టాలపై ఈ తీర్మానంలో స్పష్టమైన కార్యాచరణను సిద్ధం చేశారు. ఈ మూడు తీర్మానాలను ప్రధాన అస్త్రాలుగా చేసుకుని రాబోయే రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వంపై క్షేత్రస్థాయిలో ఉద్ధృతమైన పోరాటాలు చేయాలని పార్టీ నిర్ణయించింది. కేవలం హైదరాబాద్‌కే పరిమితం కాకుండా ప్రతి గ్రామంలోనూ ప్రజాసమస్యలపై ఉద్యమించాలని బీజేపీ శ్రేణులకు నితిన్ నబీన్ పిలుపునిచ్చారు. కార్పొరేషన్ ఎన్నికల్లో కాషాయ జెండా ఎగరాలి : జీహెచ్ఎంసీ, సైబరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి మూడు కార్పొరేషన్లతో పాటు వరంగల్, ఖమ్మం కార్పొరేషన్లపై కాషాయ జెండా ఎగురవేయాలని బీజేపీ నిర్ణయించింది. కరీంనగర్ కార్పొరేషన్‌ను భారతీయ జనతా పార్టీ కైవసం చేసుకోవడాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని స్పష్టం చేసింది. తెలంగాణలో కష్టపడి పోరాడితే అధికారంలోకి రావడం తథ్యమని బీజేపీ అధిష్ఠానం భావిస్తోంది. నితిన్ నబీన్ సైతం ఆర్ఎస్ఎస్ పరివార్ క్షేత్రాల ప్రతినిధులతో నగరంలోని ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యాలయం కేశవ నిలయంలో బ్రేక్‌ఫాస్ట్ మీటింగ్ నిర్వహించారు. తెలంగాణలో బీజేపీ ఆర్ఎస్ఎస్ అనుబంధం : ఈ సమన్వయ సమావేశంలో తెలంగాణ వ్యాప్తంగా ఆర్ఎస్ఎస్, బీజేపీ శ్రేణులను క్షేత్రస్థాయికి ఎలా తీసుకెళ్లాలనే దానిపై రోడ్‌మ్యాప్ రూపొందించారు. పర్యటనలో భాగంగా హైదరాబాద్‌లో నివసిస్తున్న బీహార్ ఉద్యోగులు, స్థిరపడిన నివాసితులతో నితిన్ నబీన్ ప్రత్యేకంగా సమావేశమయ్యారు. వారి రాష్ట్రాల రాజకీయ పరిణామాలు, జాతీయస్థాయిలో బీజేపీ బలోపేతానికి బీహార్ ప్రజలు అందించాల్సిన మద్దతుపై ఆయన మాట్లాడారు. మొత్తంగా, ఈ వ్యూహాత్మక సమావేశాలు తెలంగాణలో బీజేపీ-ఆర్ఎస్ఎస్ బంధాన్ని మరింత బలోపేతం చేయడమే కాకుండా రాబోయే ఎన్నికలకు పార్టీని సమాయత్తం చేసే దిశగా అడుగులు వేస్తున్నట్లు స్పష్టమవుతోంది. మూడు రోజుల పర్యటనలో నితిన్ నబీన్ ఇచ్చిన ఆదేశాలను రాష్ట్ర నాయకత్వం ఏమేరకు అమలు చేస్తుందో చూడాల్సి ఉంది.

# హైకోర్టులో బండి భగీరథ్ బెయిల్ పిటిషన్‌పై విచారణ ఫిర్యాదుదారుకు నోటీసులు



**హైదరాబాద్ :** బండి భగీరథ్ బెయిల్ పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టు విచారణ చేపట్టింది. అనంతరం జులై 03వ తేదీకి వాయిదా వేస్తున్నట్లు ప్రకటించింది. ఫిర్యాదుదారుకు నోటీసులు జారీ చేసింది. బండి భగీరథ్ పోక్సో కేసులో ఇప్పటికే అరెస్టై చర్లపల్లి జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నారు. పరీక్షల కోసం ఇటీవల వారంరోజులపాటు మధ్యంతర బెయిల్?పై విడుదల అయ్యారు. అనంతరం జూన్ 26న తిరిగి జైలుకి వెళ్లారు. మైనర్ బాలికపై లైంగిక ఆరోపణల నేపథ్యంలో పేట్ బషీరాబాద్ పోలీసులు బండి భగీరథ్‌పై పోక్సో కేసు నమోదు చేసి అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. కేసు ప్రస్తుతం దర్యాప్తు దశలో ఉంది. దర్యాప్తులో భాగంగా మొయినాబాద్‌లోని అనన్య హౌస్ ఫామ్?హౌస్‌కు నిందితుడిని మే నెలలోనే తీసుకెళ్లి సీన్ రీకన్‌స్ట్రక్షన్ చేశారు. అక్కడ నేరం జరిగిన తీరు, అసలు డిసెంబరు 31వ తేదీన ఏం జరిగింది తదితర వివరాలన్నీ భగీరథ్ నుంచి సేకరించారు. దాదాపు గంటపాటు ఫామ్ హౌస్‌లో విచారణ చేసిన పోలీసులు కొన్ని వివరాలు రాబట్టారు. క్రైమ్ సీన్ రీకన్‌స్ట్రక్షన్ కోసం మొయినాబాద్ ఫామ్‌హౌస్‌కు వెళ్లినప్పుడు అప్పటికే ఇతర వ్యక్తులు ఫామ్?హౌస్‌ను అద్దెకు తీసుకున్నారు. వారిని ఒక గదిలోకి పంపించి విచారణ పూర్తయ్యే వరకు బయటకు రావొద్దని పోలీసులు వారికి సూచించారు. డిసెంబరు 31కి మూడు రోజుల ముందు ఆ ఫామ్‌హౌస్‌ను భగీరథ్ స్నేహితు లు బుక్ చేసుకున్నట్లు పోలీసుల దర్యాప్తులో గుర్తించారు. ఆరోజు భగీరథ్, బాలికతో పాటు ఎవరెవరు ఫామ్‌హౌస్‌కి వచ్చారు అంతకుముందు పరిణామాలు, ఆ తర్వాత ఏం జరిగిందో వివరాలన్నీ సేకరించారు. సీన్ రీకన్‌స్ట్రక్షన్ అనంతరం వివరాలు రికార్డు : భగీరథ్‌తో కలిపి ఫామ్‌హౌస్‌కు మొత్తం ఏడుగురు వచ్చినట్లు పోలీసులు గుర్తించారు.

# హైదరాబాద్ మణికొండలో ఈగల్ టీమ్ ఆకస్మిక దాడులు




**మణికొండ(హైదరాబాద్) జూలై 1:** హైదరాబాద్ ఐటీ కారిడార్ పరిధిలోని మణికొండలో మాదకద్రవ్యాల నిరోధక విభాగానికి చెందిన 'ఈగల్ టీమ్') ఈ ( బుధవారం) ఆకస్మిక దాడులు నిర్వహించింది. ఈ తనిఖీల్లో భాగంగా ఓ ప్రైవేట్ హోటల్‌లో బస చేసిన వ్యక్తిని హ్యాష్ ఆయిల్ (లిక్విడ్ గాంజా) విక్రయిస్తుండగా అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. తమకు అందిన సమాచారం మేరకు మణికొ ండ పరిధిలోని సదరు ప్రైవేట్ హోటల్‌పై ఈగల్ టీమ్ సభ్యులు ఒక్కసారిగా మెరుపు దాడులు చేశారు. అనుమానాస్పదంగా తిరుగుతున్న నిందితుడిని అదుపులోకి తీసుకుని తనిఖీ చేశారు. నిందితుడి నుంచి 9 గ్రాముల లీక్విడ్ హ్యాష్ ఆయిల్‌ను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడ్డ నిందితుడితో పాటు సీజ్ చేసిన హ్యాష్ ఆయిల్‌ను స్థానిక నార్సింగి పోలీసులకు అప్పగించారు. పట్టుబడ్డ వ్యక్తి డ్రగ్స్ విక్రేతా లేక ఏజెంటా అనే కోణంలో నార్సింగి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# బైక్ దొంగతనాల ముఠా అరెస్ట్.. 5 ద్విచక్ర వాహనాల స్వాధీనం

**హైదరాబాద్, జులై 1:** బైక్ దొంగతనాలకు పాల్పడుతున్న ముఠాను పోలీసులు అరెస్ట్ చేశారు. అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇద్దరు పాత నేరస్థులను అరెస్ట్ చేసిన పోలీసులు.. రిమాండ్‌కు తరలించారు. నిందితుల నుంచి 5 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. మరో ఇద్దరు నిందితులు పరారీలో ఉన్నట్లు సీఐ నాగేశ్వరరావు తెలిపారు. శివరాంపల్లి పిల్లర్ నంబర్ 295 వద్ద రాయల్ ఎన్‌ఫీల్డ్ దొంగతనంతో ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. సీసీటీవీ కెమెరాల ఆధారంగా దొంగలను అత్తాపూర్ పోలీసులు గుర్తించారు. అరెస్ట్ అయిన వారిలో మహమ్మద్ షానవాజ్, మహమ్మద్ మొయిజ్ మోహియుద్దీన్ ఉన్నారు. పరారీలో ఉన్న శాస్త్రీపురానికి చెందిన నూర్, ఫర్హాన్ కోసం పోలీసులు ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టారు. వీరంతా జల్సాలు, చెడు వ్యసనాల కోసమే బైక్ దొంగతనాలకు పాల్పడుతున్నట్లు విచారణలో తేలింది. స్వాధీనం చేసుకున్న వాటిలో రాయల్ ఎన్‌ఫీల్డ్, సుజుకి బర్గ్‌మన్, యాక్టివా వాహనాలు ఉన్నాయి. అరెస్ట్ అయిన వారు గతంలోనూ పలు కేసుల్లో నిందితులుగా ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు.

# క్యూర్‌లో పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి 7 చోట్ల స్థలాలు గుర్తింపు




**హైదరాబాద్ :** ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. క్యూర్? పరిధిలో స్థలాల ఎంపిక ప్రక్రియను అధికారులు వేగవం తం చేశారు. ఇప్పటివరకు 7 ప్రాంతాలను ఖరారు చేయగా మిగిలిన ప్రాంతాలకు సంబం ధించి భూమిని గుర్తించే పనిలో యంత్రాంగం చురుకుగా నిమగ్నమై ఉంది. వివాదాల్లేని భూము లను గుర్తించాలన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాలకు అనుగుణంగా అధికారులు అత్యంత జాగ్రత్తతో వ్యవహరిస్తు న్నారు. అందుబాటులో ప్రభుత్వ స్థలాలను పరిశీలిస్తున్నారు. రెవెన్యూ అధికారులతో సంప్రదింపులు చేసి క్షేత్రస్థాయిలోకి వెళ్లి పరిశీలించడంతో పాటు సంబంధిత సిబ్బందితో సంప్రదింపులు జరుపుతూ క్షేత్రస్థాయి పరిశీలనలు చేస్తున్నారు. అయితే కొన్ని స్థలాల విషయంలో ఇప్పటికే స్పష్టత వచ్చినట్లు తెలిసింది. ఈ వారం రోజుల్లో అన్ని నియోజక వర్గాలకు సంబంధించిన సమగ్ర నివేదిక సిద్ధమయ్యే అవకాశం ఉంది. మరోవైపు క్యూర్? పరిధిలో పది అంతస్తుల్లో ఇందిరమ్మ ఇళ్లు నిర్మించనున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపా రు. దీనికి సంబంధించి జులై మొదటి వారంలో ఇళ్లకు సంబంధించిన బ్రోచర్?ను విడుదల చేయనున్నట్లు వెల్లడించారు. సచివాలయంలో సంబంధిత అధికారులతో నిర్వహించిన సమీక్షలో మంత్రి మాట్లాడుతూ పేదల జీవనోపాధికి ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రస్తుతం వారు నివసిస్తున్న ప్రాంతాల సమీపంలోనే నియోజకవర్గం యూనిట్?గా ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తామన్నారు. ఈ ఏడాది క్యూర్? పరిధిలో లక్ష ఇళ్ల నిర్మాణాన్ని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. ప్రయోగాత్మకంగా తొలి విడతలో ప్రతి నియోజకవర్గానికి 500 చొప్పున నిర్మిస్తామని వెల్లడించారు. క్యూర్ పరిధిలోని 26 నియోజకవర్గాల్లో 20 చోట్ల స్థలాలను గుర్తించామన్నారు. ప్రతి స్థలానికి సంబంధించిన ప్రణాళికలు, డిజైన్లు, నిర్మాణ నమూనాలను సిద్ధం చేస్తాం. రూ. కోట్లు విలువ చేసే భూముల్లో ఇళ్లను నిర్మిస్తున్నాం. ఆన్ డివైవెడ్ షేర్ కింద మహిళలకు వాటా కల్పిస్తూ ఆ భాగాన్ని వారి పేరున రిజిస్ట్రేషన్? చేస్తాం. రూ.కోట్లు విలువ చేసే భూముల్లో ఇళ్లను నిర్మిస్తున్నాం. అన్ డివైడెడ్ షేర్ కింద మహిళలకు వాటా కల్పిస్తూ ఆ భాగాన్ని వారి పేరున రిజిస్ట్రేషన్ చేస్తాం. .